విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 07, జూలై 2025

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని బనగానపల్లె నియోజకవర్గ కోకన్వీనర్ వీఆర్ లక్ష్మీరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కనకాద్రి పల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన టీడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రచురణ పత్రాలను అందించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంకా అమలు చేయబోయే అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలో ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. నాయకులు వెంకట మల్లారెడ్డి, సర్పంచ్ శివ శంకర్, పెద్ద పెద్దిరెడ్డి, తలారి ఓబులేసు, చిన్న రామిరెడ్డి, రామ లక్ష్మన్న, పెద్ద వెంకటేష్,ఎంపీటీసీ పెద్దన్న పాల్గొన్నారు.

జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల నంది పైప్స్ బాడ్మింటన్ అకాడమీ నందు గత రెండు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిశాయి. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంది గ్రూప్ సంస్థల అధినేత్రి సుజల ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధాబ నోత్సవం గావించారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు వంశిధర్ మాట్లాడుతూ ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లా నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. జిల్లా అసోసియేషన్ సభ్యులు శేషిరెడ్డి, సంజీవరెడ్డీ, డాక్టర్ జనార్ధనరెడ్డి, కోచ్ నాగార్జున పాల్గొన్నారు.

సుపరిపాలన తొలి అడుగులో పండుగ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీలో 97, 98వ బూతులో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం యూనిటీ ఇన్చార్జి ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో భూతి ఇంచార్జీలు 50 శాతం గృహ కుటుంబాలను కలిసినట్లు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం రెండు బూతులలో పండుగ వాతావరణం నెలకొన్నదని బూతి ఇన్చార్జీలు ఉల్లి గురు మోహన్, చాకలి మద్దిలేటి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఐదు రోజులపాటు నిర్విఘ్నంగా కొనసాగుతుందన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వెళ్ళిన ప్రతి ఇంటిలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.

పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : పెంపుడు జంతువుల పట్ల యజమానులు జాగ్రత వహించాలని ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ తెలిపారు. ప్రాంతీయ పశువైద్యశాలలో ఆదివారం పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేశారు. ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా పాడి రైతులకు, పెంపుడు కుక్కల యజమానులకు జోనోసిస్ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. అనంతరం కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలను వేశారు. కార్య క్రమంలో సిబ్బంది షాజీ, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

21 మందితో నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలో ఈ నెల ఐదో తేదీన జరిగిన సీపీఐ మండల, పట్టణ మహాసభలు ఎంఎం గార్డెన్ నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫ్రక్రుద్దీన్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌లు పాల్గొన్నారు. ఈ మహాసభలలో 21 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. తాలూకా కార్యదర్శిగా టి.ప్రతాప్, సహాయ కార్యదర్శిగా ఎస్.అహమ్మద్ హుస్సేన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జువాలజీ సబ్జెక్టులో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మెస్సీ జువాలజీ సబ్జెక్ట్ నందు 55శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని, నెట్ లేదా స్లేట్ పాస్ అయిన వారికి, పీహెచ్డీ చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, తగిన సర్టిఫికెట్లతో సోమవారం ఈ నెల 7న సోమవారం కళాశాల కమిటీ ముందర హాజరు కావలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల సేమియా, చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీల కోసం రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. కాగా ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 70 మంది రక్తదానం చేశారు.బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, ప్రజ్ఞా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, నంద్యాల బ్లడ్ సెంటర్ మేనేజర్ బ్లడ్ అచ్చు, ఉపాధ్యక్షుడు చంటి, సెక్రెటరీ శివ, ట్రెజరీ హరీశ్ పాల్గొన్నారు.

భర్త కనిపించడంలేదంటూ ఫిర్యాదు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండలం లోని జోళదరాశి గ్రామంలో తన భర్త చంద్ర ఓబులేష్ (36) గత ఆరు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిన తిరిగి ఇంటికి రాక పోవడంతో భార్య ప్రసన్న కోవెలకుంట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్త కనపడటం లేదంటూ అతని భార్య ప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం కోవెలకుంట్ల పోలీస్టేషన్ నందు మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

పోతిరెడ్డిపాడు నుంచి దిగువకు నీరు విడుదల

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని పోతిరెడ్డి పాడు నుంచి దిగువకు శనివారం రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నందికొట్కూరు నియోజక వర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఎంపీ బైరెడ్డి శబరి లు ప్రత్యేక పూజలు నిర్వహించి దిగువకు నీటిని విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వారన్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవడంతో శ్రీశైలం జలాశయంలో 878 అడుగుల నీటిమట్టం ఉందన్నారు. రైతులకు సాగు త్రాగు నీటి అవసరాల కోసం పోతిరెడ్డిపాడు నుంచి దిగువకు 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని వారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారన్నారు. జగన్ ప్రభుత్వములో ప్రాజెక్టులను గాలికి వదిలేసిందని వారు విమర్శించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకెళ్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ నాగేంద్ర కుమార్, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈలు రఘురామిరెడ్డి, పాండురంగారెడ్డి, ఏఈలు విష్ణువర్ధన్ రెడ్డి, తిమ్మారెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపాలిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లె లక్ష్మీదేవమ్మ, మందడి నారాయణరెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రవికాంత్, టీడీపీ నాయకులకు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ 17వ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల 8న జరుగు సీపీఐ పట్టణ 17వ మహాసభను జయప్రదం చేయండని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ పిలుపునిచ్చారు. శాఖా మహాసభలలో భాగంగా సలీం నగర్ సీపీఐ శాఖ మహాసభ భూమిని శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సీనియర్ కామ్రేడ్ షహీన్ షా పతావిష్కరణ గావించారు. సలీంనగర్ నూతన శాఖను 9 మంది సభ్యులతో ఎన్నుకొన్నారు. శాఖ కార్యదర్శిగా భూమని శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా సుబ్బరాయుడు, ప్రకాష్‌లను ఎన్నుకున్నారు. ఈ శాఖ మహాసభకు సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, డాక్టర్ అమీర్‌లు హాజరయ్యారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 8న ఉదయం 10 గంటలకు స్థానిక శ్రీనివాసనగర్ సెంటర్ నుండి రామకృష్ణ డిగ్రీ కాలేజీ ప్రక్కన ఉన్న వివేకానంద ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మహాసభ మొదలవుతుందని, ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు హాజరవుతారని, కనుక సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు.

రాష్ట్ర స్థాయి చదరంగం టోర్నమెంట్‌కు జిల్లా జట్టు ఎంపిక పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2, 3వ తేదీలలో మచిలీ పట్నంలో నిర్వహించనున్న 13 సంవత్సరాల లోపు బాల, బాలికల రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్ల క్రీడాకారులను ఆది వారం జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, స్థానిక నెర వాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరి గిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్ అతిథులుగా పాల్గొని చెస్ బోర్డు పై పావులను కదిలించి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో వంద మంది చదరంగం క్రీడాకారులు జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రతతో, క్రమశిక్షణ తో నిరంతరం సాధన చేస్తే విజయాలు లభిస్తాయని అన్నారు. చదరంగం క్రీడ మెదడును పదను పెట్టి బాలల మేథో సంపత్తి పెంచు తుందన్నారు. తల్లిదండ్రులు, పాఠశాల యాజమా న్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణసాయిరోహిత్, డాక్టర్ నీలా ప్రసాద్, జిల్లా వైద్య శాఖ కార్యాలయం ఏవో డాక్టర్ భరత్, నేషనల్ ఆర్బిటర్ సుజాత, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, క్రీడాకారులుపాల్గొన్నారు.

కృష్ణ జింక మృతి

విశాలాంధ్ర - రుద్రవరం: రుద్ర వరం అటవీ రేంజ్ పరిధిలోని బత్తలూరు గ్రామ సమీపంలో వీధి కుక్కల బెదురుతో మగ కృష్ణ జింక మృతి చెందినట్లు ఇంచార్జ్ రేంజ్ అధికారి ముత్తుజా తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బత్తలూరు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలో మగ కృష్ణ జింక చనిపోయిన సమా చారం అందించడంతో సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపి మృతి చెందిన కృష్ణ జింక మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఎర్రగుడి దిన్నె పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ చేత పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు. కృష్ణ జింకను గ్రామ సమీపంలోవీధి కుక్కలు వెంబడించడం వల్ల షాక్‌కి గురై మృతి చెందిందని, పశు వైద్యాధికారి నిర్ధారించారన్నారు. అనంతరం సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కృష్ణ జింక కళేబరాన్ని దహనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో రుద్రవరం డాగ్ స్క్వాడ్ సెక్షన్ అధికారి మాబుఖాన్, రుద్రవరం ఫారెస్ట్ బీట్ అధికారి సురేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు టీకాలను వేయించాలి

విశాలాంధ్ర - రుద్రవరం: ప్రతి ఒక్కరూ తమ పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పిచ్చికుక్క కాటు వల్ల ఏడాదికి 30 వేల మంది చనిపోతున్నారన్నారు. ఈ మరణాలను అరికట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా జూలై 6న కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా మండలంలో 250 కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగిందన్నారు. పిచ్చికుక్క మనుషులను పశువులను కాటు వేయడం వల్ల ఈ వ్యాధి వస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు బయటపడినట్లయితే మరణం సంభవిస్తుంద న్నారు. అందువల్ల కుక్కలు కరిచిన వెంటనే టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కొండయ్య, సురేష్, సంజన్నలు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి మంజూరు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఉద్యోగ, ఉపాధ్యా యుల ఆర్థిక బకాయిలు, మధ్యంతర భృతి మంజూరు చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఎస్టీయూ నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా 12వ పీఆర్సీ కమిషన్ నియమించి, మధ్యంతర భృతి మంజూరుకు సహకరించాలని, గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న డిఏ, అరియర్స్ బకాయిలను విడుదల చేయాలని, 2022వ సంవత్సరం నుంచి ఇన్కమ్ టాక్స్ కట్టినప్పటికీ నేటి వరకు పెండింగ్లో ఉన్న సరెండర్ లీవు నిధులు విడుదల చేయాలని, కొత్త జిల్లాలకు గజిట్ విడుదల చేసి, శాశ్వత ప్రాతిపదికన జిల్లా విద్యాశాఖాధికారి పోస్టులను మంజూరు చేయాలని, డీఎస్సీ నియామకాలను త్వరగా పూర్తిచేసి, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను నివారించాలని తదితర డిమాండ్లను కూటమి ప్రభుత్వం నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి బిసిని ఎస్టియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అజాం బేగ్, రాష్ట్ర మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ లు కోరారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల అధ్యక్షులు హరి ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, బలరాముడు, బాలమదిరాజు, భాస్కర్ రెడ్డి, మల్లేశ్వరుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టైర్‌పగిలి రేకుల బంక్ లోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

విశాలాంధ్ర - కొలిమి గుండ్ల : మండలంలోని కనకాద్రి పల్లి గ్రామం ప్రధాన రహదారి పక్కనున్న కిరాణా బంకులోకి ఇటుకల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ మధ్య టైర్ పగిలి అదుపుతప్పి ఆదివారం దూసుకెళ్లింది. దీంతో బంకు ముందర భాగం దెబ్బ తిన్నప్పటికీ ప్రమాదం నుండి బంకు యజమాని కృష్ణుడు క్షేమంగా బయటపడ్డాడు. అనంతపురం జిల్లా తాడిపత్రి నుండి ఇటు కల లోడు ట్రాక్టర్ కొలిమిగుండ్లకు వస్తుండగా కనకాద్రి పల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై మధ్య టైరు పేలిపోయింది. దీంతో ట్రాక్టర్ రహదారికి పక్కన ఉన్న రేకుల బంకులోకి దూసుకెళ్లింది.బంక్ యజమాని చాకచక్యంగా ప్రమాదాన్ని గమనించి పక్కకు వెళ్లి ప్రాణాలను దక్కించుకొన్నాడు. ఈ ప్రమాద ఘటన నుండి ట్రాక్టర్ డ్రైవర్ కూడా క్షేమంగా బయటపడ్డాడు. బంక్ ముందరి భాగం రేకులు పూర్తిగా దెబ్బతిన్నాయి.

ఘనంగా ముగిసిన మొహర్రం వేడుకలు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలో మొహరం వేడుకలు ఆదివారం ఘనంగా ముగిసాయి. పట్టణంలోని వివిధ పీర్ల చావిళ్లల్లో కొలువైన పీర్లు మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం ఆదివారం పీర్ల నిమజ్జనం సందర్భంగా పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. పెద్ద భారీ మామ్, చిన్న భారీ మామ్, ఇమాం ఖాసిం, బీబీ ఫాతిమా పీర్లను ఘనంగా ఊరేగించారు. చౌదరిదిన్నె నుండి బాదుల్లా పీరు కోయిలకుంట్ల పట్టణానికి చేరుకోవడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి ముక్కులు చెల్లించుకున్నారు. మొహరం ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

అహోబిలేసునికి నవకలశ పంచామృతాభిషేకం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో జైష్ఠాభిషేక తిరుమంజనం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఉత్సవమూర్తులైన శ్రీ భూ నీలా సమేత ప్రహ్లాద వరద స్వామికి నవ కలశ పంచామృతాభిషేకం చూడముచ్చటగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారు తొలి ఏకాదశి సందర్భంగా భక్తులకు రత్నాంగి కవచంలో దర్శన మిచ్చారు. అనంతరం ఆలయ మాడ వీధులగుండా గ్రామోత్సవం జరిగింది.

బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి నీటిని విడుదల

విశాలాంధ్ర - పాముల పాడు : మండలంలోని బాలకచెర్ల హెడ్ రెగ్యు లేటర్ నుండి ఆదివా రం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్యలు బటన్ నొక్కి నీటిని విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు నుండి 6 వేల క్యూసెక్కులు బాలకచెర్ల రెగ్యులేటరీ చేరుకోగా 5 వేల క్యూసెక్కులు టీజీపీ కాల్వకు, ఎస్సార్బీ ఛానల్‌కు బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. రైతులు అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఇరిగేషన్ ఈఈ నాగేంద్ర కుమార్, డీఈ నాగేష్, ఏఈలు దేవేంద్ర, విశ్వనాథ్, మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, టీడీపీ నాయకులు హరినాథ్ రెడ్డి రామలింగేశ్వర్ రెడ్డి గోవిందు పాల్గొన్నారు.

బనగానపల్లెలో భక్తిశ్రద్ధలతో ముగిసిన ముహర్రం వేడుకలు

విశాలాంధ్ర - బనగానపల్లె : కర్బలలో జరిగిన యుద్ధంలో వీరమరణం చెంది అశువులుబాసిన మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్ వారి కుటుంబీకుల మృతికి సంతాప సూచకంగా బనగానపల్లె పట్టణంలో జూన్ 27న ప్రారంభమైన ముహర్రం వేడుకలు అదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసాయి. మధ్యాహ్నం ఒంటిగంటకు నవాబు కోటలో మల్లిస్ ప్రార్థనల అనంతరం స్థానిక దొర కోటనుంచి ప్రారంభమైన ఆలంల (పీర్ల) ఊరేగింపు పోస్టాఫీసు, ఆస్థానం, సర్కిల్ కార్యాలయం, పాతబస్టాండ్ మీదుగా బయలుదేరి జుర్రేగట్టున పీర్లను నీళ్లు చల్లి దట్టీలను ఒక ప్రత్యేక పేటికలో ఉంచటంతో ముగిసింది. స్థానిక నవాబు కోటనుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపులో షియా తెగకు చెందిన ముస్లింలు ఆలంల ఊరేగింపులో శోకగీతాలు అలపిస్తూ, ఎదపై చురకత్తులతో రక్తం చిందేలా కొట్టుకుంటూ మాతం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో నవాబు వంశీకులు నవాబ్ మీర్ ఫజల్ ఆలీఖాన్ ఆయన కుమారుడు మీర్ గులాం అలీఖాన్ వారి కుటుంబీకులు మాతం చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. సాయంత్రం మొహరం వేడుకల్లో కొండపేట పెద్ద పీర్ల చావిడిలో పది రోజులుగా పూజలందుకున్న హసన్, హుస్సేన్ పిర్లను, బీబీ ఫాతిమా పీర్లను జుర్రేరు గట్టున నిమజ్జనం చేసి దట్టీలపై నీళ్లు చల్లి ఒక పేటికలో భద్రపరచటంతో ఆఖరి ఘట్టమైన షహదత్ వేడుకలు ముగిసాయి. బనగానపల్లెలో ముహర్రం వేడుకలకు రూ.10 లక్షల నిధులు కేటాయించడమే కాకుండా, నవాబు వంశీకుల ఆధీనంలో ఉన్న ఆస్థానంలో ప్రారంభమైన అలంల కూచోబెట్టే ప్రారంభ వేడుకలు రాష్ట్ర ఆర్ అం బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి అధికార లాంఛనాలతో ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లో హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీకగా హైదరాబాద్ తర్వాత అంతే ఘనంగా మాతం జరుపుకుంటు జరిగే ఈ వేడుకల్ని చూసేందుకు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాలనుంచి జనం తరలివచ్చారు.

ఐక్యతకు మారుపేరు మొహరం

విశాలాంధ్ర - చాగలమర్రి : మొహరం పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో మండలంలో నిర్వహించుకున్నారు. పట్టణంలోని అత్యంత మహిమానిత్యమైన లాల్‌స్వామీని ఆదివారం పురవీధులలో మేళతాళాలు, డప్పుల మధ్య గంధం చల్లుకుంటూ హిందూ, ముస్లింలు ఐకమత్యంగా డప్పుల మధ్య నాట్యములు చేస్తూ, కోలాహలంగా మొహరం పండుగను నిర్వహించుకున్నారు. ఊరేగింపు సందర్భంగా ఇంటింటి వద్ద భక్తులు పాతేహాలు ఇచ్చారు. పీర్ల పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆళ్ళగడ ఆళ్ళగడ్డ డిఎస్పి ప్రమోద్ ఆధ్వర్యంలో డ్రోన్‌ల నిఘాతో పాటు రూరల్ సిఐ మురళిధర్‌రెడ్డి, ఎస్ఐలు సురేష్, వరప్రసాద్, జయప్పలు ప్రత్యేక పోలీసు బలగాలతో బందోబస్తును పర్యవేక్షించారు.

ఏకాదశి సందర్భంగా అన్నదాన

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని ఓబులాపురం గ్రామ శివారులోని కొండపై వెలసిన రామలింగయ్య మఠంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మఠంలో బ్రహ్మంగారి గుడి, ఆంజనేయ స్వామి గుడి, శ్రీరాముల వారి గుడి, నవగ్రహాలను ఏర్పాటు చేశారు. రామాపురం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమా లను నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశిని పర్వదినంగా జరుపుకోవడం హిందూ సాంప్రదాయాలలో అనవాయతిగా వస్తుందని పూజారి సుబ్బరాయుడు తెలిపారు. ఈ తొలి ఏకాదశి అనంతరం హిందువుల పండుగలు ప్రారంభమవుతాయి అని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కానుకలు సమర్పించారు. ఈ కార్య క్రమంలో సింగనపల్లి,ఓబులాపురం, రామాపురం, అవుకు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈనెల 9వ తారీకు జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ శేషన్న, ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సి పాళ్లకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. సమ్మె నోటీస్‌ను ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, రంజిత్, ప్రతాప్, శివరాముడు, మస్తాన్ తులసమ్మ, సుశీలమ్మలు అందజేశారు.

విద్యుధాఘాతంతో కార్పెంటర్ షాపు దగ్ధం

విశాలాంధ్ర - వెలుగోడు: పట్టణంలోని సీపీ నగర్ నందు తెల్లవారు జామున ఆదివారము విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల కార్పెంటర్ షాపు దగ్ధమైంది. బండాత్మూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన జయరాజు జె సి పి నగర్ నందు కార్పెంటర్ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదం వల్ల షాప్‌లోని విలువైన సామాగ్రి, ఫర్నిచర్ సామాన్లు, కర్ర వస్తువులు కాలిపోయాయని, సుమారు రూ.16 లక్షలు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం సంఘటన స్థలాన్ని సందర్శించి, అధికారుల ద్వారా తగిన ఆర్థిక సహాయం అందించే ఏర్పాటు చేస్తామన్నారు.

వెంకట సుబ్బారెడ్డిని పరామర్శించిన సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె: మిట్టపల్లె గ్రామానికి చెందిన కుందం వెంకట సుబ్బారెడ్డి నంద్యాల ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మిట్టపల్లె గ్రామ సర్పంచ్ యడమ కంటితులసి రెడ్డి కుందం వెంకట సుబ్బారెడ్డి నివాసానికి చేరుకొని, ఆరోగ్య విష యాలు అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని కోరారు.

మజ్జిగ పంపిణీ చేసిన బీసీ ఇందిరారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: గురెడ్డి కాలనీ సమీపంలో గల రాఘవేంద్ర షాప్ నందు ఆదివారం మధ్యాహ్నం మొహరం ముగింపు వేడుకల్లో ముస్లిం సోదరులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి సొంత నిధులతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మతసామరస్యానికి మొహరం ప్రత్యేక అన్నారు. మహ మ్మద్ ప్రవక్త మనుమలైన హసన్ హుస్సేన్ కర్బలా మైదానంలో న్యాయం కోసం విరోచితంగా పోరాడి వీరమరణం పొందారు. ఈ కార్య క్రమంలో ముస్లిం మైనార్టీ నియోజవర్గ అధ్యక్షుడు రాయలసీమ సలాం, అన్వర్ సాహెబ్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొహరం వేడుకలు

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించే మొహరం వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. మొహరం పండుగ సందర్భంగా ఆదివారం, సోమవారం పీర్లను గ్రామోత్సవం నిర్వహించే గ్రామాలలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. కుల మతాలకు అతీతంగా నిర్వహించే మొహరం పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి : సీపీఐ

విశాలాంధ్ర - కోడుమూరు: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సీపీఐ తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కోడుమూరులో సీపీఐ నాయకులు బి.కృష్ణ, బి.రాజు, ఎం.చిన్న రాముడు, డి.శేషుకుమార్ తదితరుల ఆధ్వర్యంలో సీపీఐ తాలూకా మహాసభలను హమాలి, ఆటో, చేనేత, కార్మికులు, వ్యవసాయ కూలీలు, పార్టీ కార్యకర్తలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం కోడుమూరులో మండల కార్యదర్శి బి.రాజు అధ్యక్షత జరిగిన తాలూకా మహాసభలకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్పలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద టీబీపీ కార్యాలయ ఆవరణం వద్దకు చేరుకున్న వారికి స్థానిక సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ కార్యాలయం వద్ద నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘ, ఏఐటియుసి, తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, చేనేత వివిధ రంగాల కార్మికులు పెద్దసంఖ్యలో హాజరై భారీ ప్రదర్శన నిర్వహిస్తూ పట్టణంలోని స్థానిక తుల్జా భవాని ఆలయంలోని మహాసభ వేదిక వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో సీపీఐ జిందాబాద్, నియోజక వర్గ మహాసభను జయప్రదం చేయండి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేద్దామని, మంచినీటి సమస్య పరిష్కారం కొరకు, సాగునీటి కోసం గుండ్రేవుల రిజర్వాయర్ పూర్తికై పోరాటం చేస్తామంటూ కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అంపయ్య సర్కిల్, పాత బస్టాండ్, కోట్ల సర్కిల్ మీదుగా కర్నూలు రోడ్డులోని తుల్జా భవాని ఆలయం వద్దకుభారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో భాగంగా డప్పు చప్పుళ్ళతో ప్రజా నాట్యమండలి కళాకారులు పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ అందరినీ అలరించారు. ప్రదర్శనలో ప్రజానాట్యమండలి కళాకారుల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం మహాసభ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి మాధవస్వామి ఎగురవేశారు. ఈ సందర్భంగా మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో విచ్ఛిన్నకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ప్రజలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు భద్రత లేదన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలు పొట్టకూటికోసం వలసలు వెళుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు. రైతులు, కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని వారన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, పేదలు ఉపాధికి కరువ య్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకొచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ఇంతవరకు పింఛన్‌లతోనే సరిపెట్టింది తప్ప, అన్ని అబద్ధపు మాటలతో పాలన కొనసాగిస్తుందన్నారు. 50ఏళ్ళు ఉన్న మహిళలకు పెన్షన్ సౌకర్యం, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుద్యోగభృతి, రైతులు, కూలీలను ఆదుకుంటామని అబద్ధపు ప్రకటనలతోనే పాలన కొనసాగించడం తప్ప, చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా సీపీఐ తాలూకా మహాసభలను పురస్కరించుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రధాన కూడళ్లలోని ఆయా ప్రాంతాల్లో ఎర్రతోరణాలు కట్టి ముస్తాబు చేసి, ఎర్రజెండాలను రెపరెపలాడించారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు సులోచనమ్మ, ఆటో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మధు, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు దూళ్ల భాస్కర్, గడ్డం నాగరాజు, వీరితోపాటు వర్కురు, పాలకుర్తి, వెంకటగిరి, కృష్ణాపురం గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : పి. రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా ఉన్నాయని, 44 కార్మిక చట్టాలను కేవలం 4 లేబర్ కోడ్ లుగా కుదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల పని గంటల పెంపు విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, కార్మిక హక్కుల సాధనకై ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, సురేంద్ర కుమార్, సీఐటీయూ నాయకులు గోపాల్, దస్తగిరి, వెంకటేశ్వర రెడ్డి, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ

విశాలాంధ్ర - ఓర్వకల్లు: రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం బనగానపల్లె నుండి కర్నూలు వైపు ఓ కార్యక్రమం నిమిత్తం వెళ్తున్న క్రమంలో, పాణ్యం - కర్నూల్ జాతీయ రహదారిపై ఓర్వకల్లు సమీపాన యాక్సిడెంట్‌లో గాయపడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని మంత్రి గమనించారు. వెంటనే కాన్వాయ్‌ను ఆపిన మంత్రి ఘటనా స్థలానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి పరిస్థితిని గమనించి, వెంటనే తన కాన్వాయ్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకు ఫోన్ చేసి, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మానవత్వంపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రాహ్మణ ఆణిముత్యాలకు సత్కారం

విశాలాంధ్ర - కర్నూలు : బ్రాహ్మణ విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణిస్తేనే భవిష్యత్తు ఉంటుందని పలువురు వక్తలు తెలిపారు. పోటీతత్వ సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆదివారం కర్నూలు సంకల్ బాగ్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రాహ్మణ సేవా సంక్షేమ మిత్ర మండలి కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో 90 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక, రూ.4 వేల నగదు, శాలువ కప్పి ప్రోత్సహించారు. ముఖ్య అతిథులు కన్స్యూమర్ కోర్టు జడ్జి కె.కిషోర్ కుమార్, అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్య అన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్, కె.రంగనాథ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజం సంఘటితంగా కలసి ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సందేల్ చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు చెరువు దుర్గా ప్రసాద్, కార్యదర్శి చల్లా నాగరాజ శర్మ, సభ్యులు శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షుడు, కంచు గంటల శ్యాంసుందర్ రావు, కోశాధికారి ప్రసాదరావు, మామిళ్లపల్లి రాజేష్ పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గూడూరు: కూటమి ప్రభుత్వంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపి, పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 5వ రోజు మండలంలోని పొన్నకల్ గ్రామంలో ఎమ్మెల్యే దస్తగిరి, మండల కన్వీనర్ జె సురేష్ పర్యటించి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలనిప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గోడల పట్టణ కన్వీనర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.రామాంజనేయులు, రెమట వెంకటేష్, టిడిపి నేతలు హనుమంతు, సులేమాన్, లక్ష్మి కాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కడివెళ్లలో కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : మండలపరదిలోని కడివెళ్ల గ్రామంలో మొహరం సందర్భంగా మండల స్థాయి కబడ్డీ ఫైనల్స్ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ ఫైనల్స్‌కు ఆర్గనైజర్స్ సిద్ధార్థ్, అల్లబకాసు, జనార్దన్ గౌడ్ నేతృత్వంలో ఈ పోటీ నిర్వహించారు. ఈ కబడ్డీ ఫైనాన్స్లో గుడికల్ వర్సెస్ జగాపురం జట్లు తడపడగా జగ్గపురం జట్టు గుడికల్ జట్టుపై 7 పాయింట్స్ తేడాతో విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రంగస్వామి అభినందనలు తెలుపుతూ పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా పిల్లలకు చాలా ముఖ్యమని క్రీడలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. గుడికల్ జట్టుకు సర్పంచ్ రంగస్వామి రూ.5 వేల బహుమానం ప్రకటించారు.

కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ గ్రామ అధ్యక్షులు మునెప్ప అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి గారి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిమ్మప్ప, మల్దకల్‌లు, మధు, జయ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని విద్యార్థిని మృతి

ఎమ్మిగనూరు - విశాలాంధ్ర : ఉరివేసుకొని ఓ ఇంటర్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని బనవాసి గురుకుల కళాశాలలో ఈ సంఘటన జరిగింది. వివారాల్లోకి వెళితే.. చిత్తూరు జిల్లా తిరుపతి గ్రామానికి చెందిన రుషిత (16) అనే విద్యార్థిని ఇంటర్ విద్యార్థిని చదివేందుకు కళాశాలలో చేరింది. చదవడం ఇష్టంలేక కళాశాల హాస్టల్ బాత్ రూవమ్ నందు ఉరివేసుకుని మృతి చెందింది. తోటి విద్యార్థినులు గమనించి, ప్రిన్సిపాల్‌కు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇష్టంలేక ఉరివేసుకుని మృతి చెందిందా, లేక మరేఇతర కారణాలతో మృతి చెందిందా అన్న విషయాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ ఏకలవ్యుడు విలువిద్య పట్ల అంకిత భావం, ద్రోణాచార్యుడు పట్ల భక్తికి ప్రసిద్ధి చెందాడన్నారు. టిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి వెంకటేష్, ఎరుకల సంఘం నాయకులు కరివేపాకు రామకృష్ణ, సాయికిరణ్ పాల్గొన్నారు.

సదరన్ సర్టిఫికేట్ ఇప్పించండి బాబు గారు..

విశాలాంధ్ర -హొళగుంద: దివ్యాంగుడినైన నాకు సదరన్ సర్టిఫికేట్ ఇప్పించండి బాబు గారు అంటూ పలువురిని వేడుకుంటున్నాడు ఓ దివ్యాంగుడు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ము చెన్నప్పకు గత ఐదేళ్ల కిందట తలలో రక్తం గడ్డకట్టడంతో కాళ్లు చేతులు పనిచేయక మంచానికి పరిమితమయ్యాడు. వైద్య చికిత్స కోసం సుమారు రూ.5 లక్షల ఖర్చు ఖర్చు చేశానని, తనకు సెంటు భూమి లేదని దివ్యాంగుడు కొమ్ము చెన్నప్ప ఆదివారం విశాలాంధ్ర పత్రిక ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. కాళ్లు, చేతులు పడిపోవడం వల్ల ఉపాధి కరువైందని, కుటుంబాన్ని పోషణ కష్టంగా ఉందని కన్నీరు పెట్టుకున్నారు. భార్య, ముగ్గురు పిల్లలను కలిసి అతి కష్టం మీద బతుకుతున్నామని, పింఛన్ కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టు తిరిగినా ఎవ్వరు పట్టించుకోవడంలేదని వాపోయారు. పదిసార్లు సదరన్ క్యాంపు కోసం కర్నూలు ఆసుపత్రికి వెళ్లినా ఇంతవరకు సర్టిఫికెట్ రాలేదని, పింఛన్ కోసం కార్యాలయాలకు వెళితే సదరన్ క్యాంప్ సర్టిఫికెట్ కావాలని అధికారులు అడుగుతున్నారని, ఎక్కడి నుంచి తీసుకురావాలని బాధను వెల్లబుచ్చారు. గత ఐదేళ్ల నుండి రోజు నరకయాతన అనుభవిస్తున్నానని, వైద్య చికిత్స కోసం డబ్బులు లేక అప్పులు చేస్తున్నానని విలపించారు. ఉపాధి కరువై జీవితం బరువైందన్నారు. జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని దివ్యాంగుల సదరన్ సర్టిఫికెట్ మంజూరు చేసి, పింఛన్ వస్తే తప్ప తన కుటుంబం కొంతవరకు బాగుపడుతుందని, లేకపోతే తాను బతకలేనని కొమ్ము చెన్నప్ప మొరపెట్టుకున్నారు.

నియోజకవర్గ 12వ మహాసభలు జయప్రదం చేయండి : సీపీఐ

విశాలాంధ్ర - ఆస్పరి : ఈనెల 11వ తేదీన ఆలూరు పట్టణంలో నిర్వహించబోయే సీపీఐ 12వ నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఐ ప్రజాసంఘాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.గిడ్డయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ఘన చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలి పరిపాలన కొనసాగిస్తున్నాయన్నారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి, నియోజకవర్గంలోనే అన్ని గ్రామాలకు సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు ఆంజనేయ, ఉరుకుందప్ప, శివన్న, దస్తగిరి, రామాంజనేయ, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కార్యదర్శి బడేసాబు, రంగన్న, పట్టణ కార్యదర్శి హనుమంతు, గ్రామ శాఖ కార్యదర్శులు వీరేష, జయరాము, చంద్ర, గిడ్డయ్య, హనుమంతు, మల్లన్న, రామాంజనేయులు, గోపాల, వైఎఫ్ మండల అధ్యక్షులు కార్యదర్శి లక్ష్మన్న, రమేష్, శేఖర్, రంగప్పలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలో ప్రస్తుతం యూరియా ఎరువుల కొరత లేదని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి బీవీజీ సుధాకర్ ఆదివారం మీడియాకు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. యూరియా ఎరువుల డిమాండ్ మేరకు విడతలవారీగా సకాలంలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మార్కెట్ యార్డ్లో ఉన్న కేడీసీఎంఎస్ గోడౌన్లో 15 మెట్రిక్ టన్నుల, ప్రైవేట్ డీలర్ల వద్ద 620 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలో ఉందని రైతులు అవసరాన్ని బట్టి దశలవారీగా యూరియాని కొనుగోలు చేసుకోవాలని, సీజన్‌కు అవసరమైన యూరియా మొత్తాన్ని ఒకే సారి కొనుగోలు చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. నేటి నుంచి కేడీసీఎంఎస్, వ్యవసాయ సహకార సంఘాలు (సొసైటీలు) రైతు సేవ కేంద్రాల ద్వారా సుమారు 200 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచబడుతుందన్నారు. రైతులు సీజన్‌కు అనుగుణంగా ఎరువులను వినియోగించుకోవాలని కోరారు.

సార్వత్రిక సమ్మెకు ఏఐకేఎస్ సంపూర్ణ మద్దతు: ఏఐకేఎస్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతంగా హక్కుల సాధనకై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం,కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 9న దేశవ్యాప్త సా ర్వత్రిక సమ్మెకు ఏఐకేఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కేసు జబ్బర్ తెలిపారు. అనంతరం ఆదివారం రోజున సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం ముఖ్యుల నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని పంపన్న గౌడ్, కేసీ జబ్బర్ మాట్లాడుతూ మాట్లాడుతూ మోడీ ప్రభు త్వం గత 11 సంవత్సరాలుగా కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని, ఢిల్లీ నగరంలో రైతులు మద్దతు ధర చట్టం కోసం 13 మాసాలుగా రైతులకు ఆందోళన చేస్తే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి హామీ ఇచ్చి రైతులను మోసం చేసిందని వారు గుర్తు చేశారు. కార్మికులు అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి,నాలుగు కోడ్ లను ఏర్పాటు చేసి కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తున్నారని, మోడీ పాలనను గమనిస్తే పూర్తిగా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ యాదవ్, రైతు సంఘం నాయకులు మల్లికార్జున గౌడ్, వీరేష్, నరసింహులు, ఎల్లప్ప, రవి, కాసిం తదితరులు పాల్గొన్నారు

చేతివృత్తిదారుల ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆదోని : చేతి వృత్తి దారుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చేతి వృత్తుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి వీరేష్, జిల్లా సమితి సభ్యులు సుదర్శన్ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో 56 కుల వృత్తుల కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడంతో కులవృత్తి దారులు జీవనోపాధి లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతూ వలసలు వెళుతున్నారన్నారు. సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తు చేసుకున్న చేతివృత్తిదారులందరికీ వయసుతో నిమిత్తం లేకుండా సొంత పూచికతతో బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రూ.2 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని, 50 ఏళ్లు నిండిన చేతివృత్తిదారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నెల 8న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ మండల సహాయ కార్యదర్శులు రమేష్, కొత్తూరు గంగన్న, శివ రాములు, రైతు సంఘం నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

పోరాటంతోనే వాల్మీకి ఎస్టీ సాధన

విశాలాంధ్ర-గూడూరు: వాల్మీకులు ఐక్యంగా పోరాటం చేస్తే ఎస్టీ సాధనను సాధించుకుంటామని ఆలూరు మాజీ జడ్పీటీసీ, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు రాంభీమ్ నాయుడు అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని వాల్మీకి దేవాలయంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆదేశాల మేరకు గూడూరు వాల్మీకి సంఘ పెద్దలతో జిల్లా వాల్మీకి నాయకులు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వ్యక్తిగత సహాయకుడు రోహిత్, ఎమ్మిగనూరు రాఘవేంద్ర సమావేశం నిర్వహించి త్వరలో జరగబోయే వాల్మీకి మహాసభ గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులు ఎస్టి సాధన కోసం పోరాటాలు సాగిస్తే భవిష్యత్తులో ఎస్టీ సాధన సాధ్యమవుతుందని అన్నారు. గత పాలకులు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికార పీఠం దక్కించుకున్న తర్వాత వాల్మీకులను మోసం చేస్తున్నారని మండపడ్డారు. వాల్మీకుల ఐక్యత సాధన కోసం ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆధ్వర్యంలో త్వరలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.గూడూరు వాల్మీకి నాయకులు జెడ్పిటిసి ఎల్ వెంకటేశ్వర్లు వాల్మీకి పట్టణ ఉపాధ్యక్షుడు గిడ్డయ్య, కార్యదర్శి మద్దిలేటి రేవుల వెంకటేశు వాల్మీకి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్స్ టీచర్ సమావేశపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : ఈ నెల పదో తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము 2.0 కి సంబంధించి నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులతో, ఎంపిడిఓ లతో, మండల విద్యాశాఖ అధికారులతో కోఆర్డినేషన్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,అదే విధంగా ఈ సంవత్సరం జూలై 10 వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము ఘనంగా నిర్వహించాలన్నారు.. నిర్దేశించిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయాలన్నారు. విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి ఇంచార్జీ మంత్రి, మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను, ఇతర ప్రజా ప్రతినిధులను, పూర్వ విద్యార్థులను ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.

జేడీఏను తక్షణమే సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు: కే.95 లక్షల కుంభకోణంకు బాధ్యులైన జేడీఏపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథంలి ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016 నుండి 2019వ సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఆహార భద్రత మిషన్ నిధులు రూ.95 లక్షలు జేడీఏ ఉమామహేశ్వరమ్మ, ఠాగూర్ నాయక్‌లు స్వాహా చేసి, రాజేష్ అనే వ్యక్తికి కట్టబెట్టారని ఆరోపించారు. బోగస్ సంస్థ పేరుతో ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వ నిధులు దిగ మింగిన అధికారులను సస్పెండ్ చేయకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. పేరుకు మాత్రం కిందిస్థాయి ఉద్యోగస్తులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ప్రభుత్వ సొమ్ము జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే యదేచ్ఛగా దిగమింగుతున్నా జిల్లా కలెక్టర్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, జిల్లా కలెక్టర్ ఛాంబర్‌కు అతి సమీపంలో ఇంతపెద్ద అవినీతి, డబ్బులు స్వాహా చేసే కార్యక్రమం జరుగుతున్నా కలెక్టర్ పట్టించుకోలేదన్నారు. ఈ తతంగమంతా జిల్లా కలెక్టర్ భవనంలో జరిగిందని, వ్యవసాయ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌కు సమీపంలోనే ఉన్నా కలెక్టర్ తెలియకపోవడం అనేది ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఇందులో ఉన్నతాధికారుల ప్రమేయం ఉందని, ఉన్నతాధికారులపై ఎందుకు చర్య తీసుకోరాదని, ప్రజలకు వివరణ ఇవ్వాలి ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే రూ.97 లక్షలను రికవరీ చేసి, బాధ్యులపై పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, అందర్నీ అరెస్టు చేయాలని కోరారు.

పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షల ఏర్పాటు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు, బీటెక్ 3, 4, 5, 6 ,7 సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 7 తారీఖు నుంచి 28వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలు 452 మంది రెగ్యులర్, 44 మంది సప్లమెంటరీ విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. బీటెక్ పరీక్షలు ఈ జులై ఏడో తారీఖు నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 360 మంది రెగ్యులర్, 325 మంది సప్లమెంటరీ విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముగిసిన మొహర్రం వేడుకలు

విశాలాంధ్ర - ఆస్పరి: మండల పరిధిలోని ఆస్పరి, శంకరబండ గ్రామాల్లో మొహరం వేడుకలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. వారం రోజులపాటు ఆస్పరిలో చిన్న పీర్ల దేవుళ్ళు, పెద్ద పీర్ల దేవుళ్లను రెండు చోట్ల ఆయా పీర్ల చావిళ్లలో ఏర్పాట్లు చేసి నిలబెట్టారు. చావిళ్ల వద్దకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేకపాదేహాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన వీధుల గుండా చిన్న పీర్లు, పెద్ద పీర్లను సాయంత్రం మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించి పీర్లను ఏటికి తరలించారు. యువత సావ్ చోన్ ఆడుతూ చిందులు వేశారు. ఆయా గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ మస్తాన్ వలి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఇంకా కొన్ని గ్రామాలలో సోమవారం పీర్లను ఏటికి తరలించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లును పూర్తి చేస్తున్నారు.

అమరవీరుల త్యాగానికి ప్రతీక మొహరం

విశాలాంధ్ర - గోనెగండ్ల: అమరవీరుల త్యాగానికి ప్రతీకగా ప్రజలందరూ మొహరం పండుగను జరుపుకుంటారని ముల్లా అఫ్రోజ్, ముల్లా షాషావలి, ముల్లా రహీం బాష, దరగల మాబు అన్నారు. మండల కేంద్రం లో మెయిన్ బజార్లో గల కడివెళ్ల పెద్దయ్య చావిడి వద్ద మొహరం పండుగ పెద్ద సరిగెత్తు సందర్భంగా చావిడి నిర్వాహకులు ముల్లా అఫ్రోజ్, ముల్లా షాషావలి, ముల్లా రహీం బాష, ముల్లా షేక్ సాహేబ్, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పెద్ద సరిగెత్తు వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ ఐక్యమత్యంగా శాంతియుతంగా పెద్ద సరిగెత్తు వేడుకలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దరగల ఖాజా, దరగల సాహేబ్, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సూపరిపాలన తొలిడుగు కార్యక్రమం

విశాలాంధ్ర - ఓర్వకల్లు: మండలంలోని నన్నూరు గ్రామంలోని బూత్ నం.206లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. యూనిట్ కోకన్వీనర్ శ్రీ మహ్మద్ షఫీ, బూత్ ఇంచార్జీ అయ్యన్న, పార్టీ మైనారిటీ నాయకులు హుస్సేన్, సర్కార్, సాగర్, టిఎన్ఎస్ఎఫ్ నంద్యాల పార్లమెంటు అధికార ప్రతినిధి జలీల్ బాష తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఉపాధ్యాయ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం : ఎస్టీయూ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఉపాధ్యాయుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్, అకాడమీక్ కమిటీ మెంబర్ మహాదేవప్ప విమర్శించారు. ఆదివారం ఎస్టీయూ భవన్‌లో ఆదోని, కౌతాళం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్టియు ఆదోని మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్, అకాడమిక్ కమిటీ మెంబర్ మహాదేవప్ప హాజరై మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ హక్కులుగా ఉన్న పిఆర్సి, డిఏ బకాయిలు చెల్లించకుండా జాప్యం చేస్తుందని ఆక్షేపించారు. ఐచ్ఛిక సెలవు వదులుకోవడంలో ప్రభుత్వం అధికారులు ఉపాధ్యాయులపై నిరంకుశ వైఖరి అవలంబించారన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి.సుంకన్న, ఎస్టీయూ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిపోతున్న కనీసం 12వ పిఆర్సి కమిషన్ ను నియమించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఎస్ఎస్.భాస్కర్, గణేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కుక్క కాటు వల్ల వచ్చే రేబిస్ వ్యాధి ప్రమాదకరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కుక్క కాటు వల్ల వచ్చే రాబిస్ వ్యాధి ప్రమాదకరమని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య పేర్కొన్నారు. ఆదివారం జునోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు స్థానిక పశు వైద్యశాలలో యాంటీ రాబిస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధులను జునోసిస్ వ్యాధులు అంటారన్నారు పెంపుడు జంతువుల యజమానులు జంతువులను పెంచేటప్పుడు వ్యాధులు రాకుండా జాగ్రత్త వహిస్తూ తప్పనిసరిగా రెండు మూడు నెలలకు ఒకసారి వెటర్నరీ హాస్పిటల్ నందు వైద్యులను సంప్రదించి సూచనలు, సలహాలు పాటిస్తే పెంపుడు జంతువుల నుంచి వచ్చే రాబిస్, జునోసిస్ వ్యాధులను అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సద్దాం హుస్సేన్, ఎస్పిసిఎ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఈపనగండ్ల శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

వెలుగోడు జలాశయానికి కృష్ణా జలాల చేరికల

విశాలాంధ్ర -వెలుగోడు: తెలుగు గంగ పథకంలో భాగమైన వెలుగోడు జలాశయానికి వరద నీరు చేరుకుంటున్నాయి. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కలిసి బనకచర్ల కాంప్లెక్స్ నుంచి తెలుగుగంగ, కేసి కెనాల్స్‌కు నీటిని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదివారము విడుదల చేశారు. నీటి విడుదలకు విచ్చేసిన శాసనసభ్యులకు రైతులు, ఎన్డీయే కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. గత ఏడాదికంటే 21 రోజుల ముందుగానే పోతిరెడ్డిపాడు ద్వారా బనకచర్ల నుంచి రాయలసీమకు సాగునీటిని అందిస్తున్నామని అన్నారు. వైసీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి, కనీసం గేట్లకు గ్రీసుకు కూడా నిధులు ఇవ్వలేదు. ఏడాది ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెట్టడం జరిగింది. వెలుగోడు జలాశయం గరిష్ట నీటిమట్టం 16.95 టిఎంసిలు కాగా ప్రస్తుతము 1.8 టిఎంసిలు ఉన్నాయి. బనక చెర్ల నుంచి 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో తెలుగంగ కాలువ ద్వారా వెలుగోడు జలాశయానికి చెరుకుంటున్నాయి.

అత్యంత భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని నౌలేకల్, చింతుంబళం, పీకలబెట్ట, గవిగట్టు, నౌలేకల్, గంగులపాడు, కంబళదిన్నె, జాలవాడి, పెద్దకడబూరు తదితర గ్రామాల్లో ఆదివారం మొహరం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. పీకలబెట్టలో తిక్కరప్ప తాతా, పెద్దకడబూరులో గుమటయ్య పీర్ల దేవుళ్లు ఆయా గ్రామాల్లో భక్తుల ఇళ్లను సందర్శించి ప్రత్యేక పూజలు అందుకున్నారు. గుమటయ్య పెద్దకడబూరులోని మసీదు వద్ద ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో అశేష భక్తవాహిని నడమ నడిచి అందరినీ ఆశ్చర్య పరిచింది. అలాగే పీకలబెట్టలో తిక్కరప్ప తాతా అగ్ని గుండంలో కూర్చొని రొట్టెలు కాల్చారు. సాయంత్రం మండలంలోని ఆయా గ్రామాలలో కొలువు దీరిన పీర్ల దేవుళ్లు గ్రామాల పురవీధుల గుండా ఊరేగుతూ ఏటికి వెళ్లాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సొసైటీ చైర్మన్ మీ సేవ ఆంజనేయులు, తలారి అంజి, ఈరన్న, వెంకటేశ్, నర్సింహులు, సర్పంచులు చిన్న మహాదేవ, హనుమంతు, వైసీపీ నాయకులు మూకిరెడ్డి, నాగరాజు, వీరేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి నగదు జమ చేసిన ఏకైక ప్రభుత్వం టీడీపీదే

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణ తొమ్మిదో వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డోర్ టు డోర్ కాంపెయిన్‌లో వార్డు ఇన్చార్జిలు, క్లస్టర్లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను విని, సచివాలయ సిబ్బందితో వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. దేశంలోనే మొదటిసారిగా ఎంత మంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం ద్వారా నగదు జమ చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఎవరికైనా ఇంకా నగదు జమ కాకపోతే సచివాలయం నందు ఫిర్యాదు చేసి ఈనెల 10వ తేదీ వరకు సరి చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు టీడీపీ ఇంచార్జ్ చెన్నంశెట్టి శ్రీనివాసులు,ఉప్పరి సురేష్, కామిని మల్లికార్జున, సింహాద్రి, సురేష్ బాబు, పెద్ద మురళి, శంకర్, మాచా సురేష్, బోయ రామకృష్ణ, మిడత మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

విశాలాంధ్ర - హొళగుంద: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కెంచప్ప ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ వర్ధంతి ఘనంగా జరిపారు. జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కెంచప్ప, ఎంఎస్పీ ప్రధాన కార్యదర్శి పెద్ద కెంచప్ప, ఆంజనేయ, గాదిలింగప్ప, లాలింగప్ప, ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ తాయప్ప, ఉపాధ్యక్షుడు ఎల్లప్ప, కోశాధికారి పతి, ప్రధాన కార్యదర్శి రామలింగ, కార్యదర్శి ఏసయ్య, ప్రచార కార్యదర్శి మౌనేష్, పరశురాం, సునీల్ పాల్గొన్నారు.

స్థానిక ఐఓసీఎల్ పెట్రోల్ బంక్ ఆవరణంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు చిదానంద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగజీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర బిజెపి పార్టీ కౌన్సిల్ సభ్యుడు చిదానంద, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కెంచప్ప, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హెబ్బటంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్.హుసేనప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా నాయకులు హెచ్ పకీరప్ప మాదిగ హాజరై వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుని, ఉప ప్రధానిగా కేంద్ర మంత్రులుగా ఈ దేశానికి ఎన్నో సేవలు అందించిన ఘనత బాబు జగజీవన్ రామ్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, బజార్, సవరప్ప, హుస్సేన్, ఖాదరప్పా, నగేష్, జి.హుసేని, పకీరప్ప రామప్ప, హెచ్‌డీ ఉసేని అమ్రేష్, చిదానంద, హనుమంతు, జి.ఈరన్న పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం నందు ఆదివారం నంద్యాల పట్టణానికి చెందిన రితేష్ రెడ్డి (నవోదయ కాంట్రాక్టర్) వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25 వేల చందాను డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

కొనుగోలుదారులతో కిటకిటలాడిన కిరాణా అంగళ్లు

విశాలాంధ్ర -హొళగుంద: హిందూ, ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే మొహ రం పండుగ సందర్భంగా ఆదివారం హొలగుందలో కిరాణా అంగళ్లు, బట్టల దుకా ణాలు, పూల అంగళ్లు కొను గోలుదారులతో కిటకిట లాడాయి. పీర్లకు మొక్కుబడిగ భక్తులు వివిధ రకాల బట్టల కొత్త ముందాసాలను కొనుగోలు చేశారు. బెల్లం పాయసం కోసం ఆహార పదార్థాలను తీసుకున్నారు. రూ.150 ధర పలికిన పూల హారాలు, హాట్ కేకుల అమ్ముడు అయ్యాయి. బస్టాండ్‌లో కొను గోలు దారులతో కిక్కిరిసిపోయింది. పీర్ల పండుగలో ఎగరడానికి తప్పెట్లు, దప్పులను యువకులు ఖరీదు చేశారు వివిధ రకాల దప్పులను కొనుగోలు చేయడానికి యువకులు గుంపులు గుంపులుగగుమి గూడారు. భారీగా బాణా సంచాలను, బెల్లం చక్కెరను ఖరీదు చేశారు. పీర్ల చావడీలను మొహరం పండుగ నిర్వాహకులు, భక్తులు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పెద్ద సరగతి పండుగను ప్రజలు ఘనంగా జరిపారు. యువకుడు కొత్త కొత్త రంగు రంగుల బట్టలను ధరించి తప్పట్లతో ఆలాయగుంత వద్ద ఎగిరారు. పండగ సందర్భంగా భక్తులు పులి వేషాలు, అచ్చొల్లి బిచ్చలి, దొంగ పోలీస్ వేషాలు వేసి పురవీధుల్లో దప్పులతో ఊరేగించారు. మొహరం పండుగలు ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఉండడానికి ఎస్సై దిలీప్ కుమార్ భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

జేశాప్ ఆళ్లగడ్డ నియోజకవర్గం కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) ఆళ్లగడ్డ నియోజవర్గం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆదివారం ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యాం కుమార్ అధ్యక్షతన కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాలలో జరిగిన ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ ఆరోగ్యమే పరమావధిక జెషాప్ స్థాపించడం జరిగిందన్నారు. పాత్రికేయులు నిత్యం వార్తలు సేకరణలో భాగంగా ఒత్తిడి గురవుతున్నారు. ఈ మేరకు మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు పాత్రికేయులు కూడా క్రీడలలో పాలు పంచుకోవాలని ఆయన సూచించారు. అనంతరము నియోజకవర్గ కమిటీని ప్రకటించారు. అనంతరం అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులతో పాటు కమిటీ సభ్యులందరిని ముఖ్య అతిథులు దుశ్యాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.

ఓటమి ఎరుగని నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో ఉన్నత పదవులు చేపట్టిన ఓటమి ఎరుగని నాయకుడిగా పేరుందని మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు ఎం.సుధాకర్ బాబు ఆయన సేవలను కొనియాడారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నందలి జగ్జీవన్ రామ్ గారి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఐదు రోడ్ల కూడలి నందలి జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ ఎన్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి సెల్ జిల్లా చైర్మన్ ఎజాజ్ అహ్మద్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ సత్యరాజు, జాన్ సదానందం, వశీ బాష, శివ కుమార్, కేశవరెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

పాండురంగ స్వామిని దర్శించుకున్న సూరం భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: తొలి ఏకాదశి పురస్కరించుకొని శ్రీపాండు రంగా స్వామిని మార్కెట్ యార్డ్ మజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు మాదిరి సూరం భాస్కర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది రాష్ట్రంలో వర్షదేవుడు కరుణించే వర్షాలు పుష్కలంగా కురిసి రైతుల సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీలో భయంగా త్వరలోనే అన్నదాతను ఆదుకునేందుకు పెట్టుబడుల సహాయం కేంద్ర ప్రభుత్వ విచ్చేయ రెండువేల నిధులతో కలుపుకొని రూ.7వేలు అన్నదాత ఖాతాలో జమ చేయడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. రైతు బాగుంటేనే దేశం రాష్ట్రం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, ఇస్వి శ్రీనివాసులు, రామకృష్ణ, గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నంద్యాల బస్టాండ్ సమీపంలో విక్టోరియా క్లబ్ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిసిసి మాజీ కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్యలు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమానికి తోడ్పాటుగా ఉంటూ ఉప ప్రధానిగా, రక్షణశాఖ మంత్రిగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించిన తొలి తరం దళిత నాయకులు బాబు జగ్జీవన్ రామ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరాకుమారి తండ్రి ఆశయాల కనుగుణంగా లోక్ సభ మాజీ స్పీకర్‌గా తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించి, తండ్రికి తగ్గ తనయగా గుర్తింపు తెచ్చుకొని దేశానికి సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎస్ వైడి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు అబ్రహం, జిల్లా మైనార్టీ నాయకులు అహ్మద్, జిల్లా సెక్రటరీ చాబోలు సలాం, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగానికి ప్రతీక మొహరం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : అమరవీరుల త్యాగానికి ప్రతీకగా ప్రజలందరూ మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు. నంద్యాల పట్టంలోని పీర్ల చావిళ్ళల్లో కొలువైన పీర్లను కుల, మతాలకతీతంగా ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో గత ఐదు రోజులుగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఫాతెహాలు సమర్పించారు. శనివారం అర్ధరాత్రి పీర్లను అగ్గి దివిటీల మధ్య ఊరేగింపు నిర్వహించారు. కల్పనా సెంటర్ నుండి గాంధీచౌక్, మెయిన్ బజార్ మీదుగా తిరిగి కల్పన సెంటర్ పీర్ల చావిడికి ఊరేగింపు చేరుకుంది. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పట్టణంలోని పటాన్ పేట, పెద్దబండ, బంగారు అంగళ్ళ వీధిలోని పీర్లను సందర్శించి అనంతరం మూలాన్ పేట నుంచి వచ్చే మషాళ్ల ఉత్సవంలో పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం హిందూ, ముస్లింలు ఐకమత్యంగా పీర్లను పురవీధులలో మేళతాళాలు, డప్పుల మధ్య గంధం చల్లుకుంటూ కోలాహలంగా పీర్లను ఏటికీ చేర్చారు. అక్కడ వాటిని శుభ్రం చేసి తిరిగి మృత పీర్లను విషాద వదనంతో, విషాద గీతాలతో పీర్ల ఆస్థానానికి తరలించారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నంద్యాల ఎఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో సిఐ సుధాకరరెడ్డి, ఎస్ఐలు, పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు.

కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: దివ్యాంగుల డిమాండ్స్ మేరకు గతంలో ప్రతిపక్షంలో ఉన్న కూటమి పార్టీలు ఎన్నికల హామీలో భాగంగా పెన్షన్లను పెంచి ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే ఉందని రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభకు కమతం వెంకటేష్ హాజరై ప్రసంగించారు. దివ్యాంగులకు రూ.3వేలు నుంచి రూ.6వేలు పెన్షన్ పెంచి, వడకకే పరిమితమైన దివ్యంగులకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు పెన్షన్లను పెంచి ఇంటా బయట గౌరవంగా బ్రతికే విధంగా కోటపై ప్రభుత్వం మనోధైర్యాన్ని ప్రసాదించిందన్నారు. విశాఖపట్నంలో 20 ఎకరాలలో 200 కోట్లతో దివ్యాంగుల ప్రాంగణం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. దివ్యాంగులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉపాధి రంగాల్లో బ్యాంకు రుణాలు మంజూరు చేయించి ఆర్థిక భరోసాను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు దివ్యాంగుల సాధికారత ఫోరం ఆవిర్భావ సభ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సభకు రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల వివిధ రాజకీయ పార్టీల,ప్రజా సంఘాల దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.అనంతరం కమతం వెంకటేష్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.

ఘనంగా డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ వర్ధంతి

విశాలాంధ్ర - కోడుమూరు : స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వారంతా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఆంధ్రయ్య, జిల్లా నాయకులు కప్పట్రాళ్ల లక్ష్మన్న, ఎమ్మార్పీఎస్ దేవనకొండ మండల నాయకులు ఈరన్న, ఎంఎస్పి సీనియర్ నాయకులు వెంకట్రాముడు, ఇస్సాక్, తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బాలకృష్ణ, నవీన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నవనంది రోటరీ క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బాలకృష్ణ, నవీన్, కోశాధికారిగా మధులు ఎంపికయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా పేదలకు కుట్టుమిషన్‌లు, జీవనోపాధికి ఉపయోగ పడేలా బంకు, ఇంటర్ చదివే విద్యార్థికి కాలేజీ ఫీజును క్లబ్ తరపున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు బి.రామశేషు, వడకండ్ల సుబ్రహ్మణ్యం, కె.శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ జ్యోతి పథకాన్ని ప్రవేశ పెట్టింది చంద్రబాబే

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: దళితుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న అన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్సీ కాలనీ నందు స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల ఆశాజ్యోతి,మాజీ భారత ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ టిడిపి సీనియర్ నాయకులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజా ఆర్ట్స్ ఉసేని, ఎస్.సాల్మన్, అల్వాల ప్రసాద్, కలుగొట్ల మోహన్, జగతాప్ జైపాల్, జాలవాడి ఏసన్న, కదిరికోట ఏసేపు, పందికోన సురేష్, టి.ఈరన్న, ఎ.ఆనంద్, సందె పోగు అశోక్, భాస్కర్, మద్రి ప్రతాప్, కదిరికోట ప్రభుదాసు,యోహౌషువ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలాంకి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రంగా శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో తొలి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకుని పవిత్ర పాతాళగంగంలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లో వేకువ జాము నుండే క్యూలైన్లో వేచి ఉన్నారు. భక్తుల రద్దీ కనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. స్వామివార్ల శీఘ్ర, అతి శీఘ్ర దర్శనానికి 2 గంటల సమయం పట్టగా, సర్వదర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతుంది. సుమారు 60 వేలకు మంది పైగా భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకున్నారని అంచనా.

ఎరుకలంతా ఐక్యంగా ఉండాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఎరుకలంతా ఐక్యంగా ఉండాలని డాక్టర్ నిరంజన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏకలవ్య కాలనీలో ఏపీ ఎరుకల సమైక్య సంస్థ కమిటీ ఏకలవ్య జయంతిని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరుకలంతా ఐక్యమే గ్రామ పెద్దలు కమిటీ పెద్దలు ఒకే తాటిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎరుకల సమైక్య సంస్థ నాయకులు పాపరాయుడు, పోతురాజు ధనుంజయుడు, కుప్పస్వామి, శ్రీనివాసులు, చిన్న నరసింహులు, సుంకన్న, ప్రసాద్ భాస్కర్, రాజు, ఓబులేసు, బాబు, శ్రీనివాసులు, శ్రావణకుమార్, కిరిటి, కుర్మయ్య పోతురాజు, సులోషణమ్మ, అనురాధ, జై. హుసేనమ్మ, సునీత, అరుణ, శారద, కమిటీ మెంబర్లు ఏకమై ఐక్యంగా ఏకలవ్య జయంతి సంబరాలు చేసుకున్నారు.

ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని సాయిబాబా వీధిలో గిరిజన సంఘం జాతీయ నాయకులు, జిల్లా అధ్యక్షుడు డా.గంగన్న ఆధ్వర్యంలో ఎరుకుల జాతి ఆరాధ్యదైవం ఏకలవ్యుడు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డా.గంగన్న ఆధ్వర్యంలో ఏకలవ్యుని చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. గంగన్న మాట్లాడుతూ ఏకలవ్యుడు గొప్ప ప్రతిభావంతుడు, విలువిద్యలో ఆరితేరిన వాడు, మహా భారతంలో ముఖ్య పాత్ర పోషించిన వాడన్నారు. ఈ కార్య క్రమంలో తాలుకా అధ్యక్ష, కార్యదర్శి బైరి బాలరాజు, రమేష్, బైరి గురప్ప, చౌట వెంకటేష్, రమణ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా పెద్ద సరిగెత్తు

విశాలాంధ్ర- అవుకు: మండలంలో మొహరం వేడుకల సందర్భంగా భాగంగా ఆదివారం పెద్ద సరిహద్దు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 10 పీర్ల చావిడీలలో కొలువుదీరిన పీర్లను అందంగా అలంకరించి పెద్ద సరిహద్దు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖాజా బందే నవాజ్ పీర్ల చావిడి వద్ద భక్తుల కులాహలం ఎక్కువగా కనిపించింది. సోమవారం పీర్ల నిమజ్జన కార్యక్రమంతో మొహరం వేడుకలుముగుస్తాయి అని నిర్వాహకులు తెలిపారు.